క్లుప్తంగా

ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి స్థల పరిశీలన



ప్రభుత్వ స్థలాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్

కొండమల్లేపల్లి : ఇంటిగ్రేటెడ్ ప్రభుత్వ పాఠశాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సోమవారం నల్లగొండ కలెక్టర్ ఇలా త్రిపాఠి పరిశీలించారు. కొండమల్లేపల్లి మండల పరిధిలోని కొల్‌ముంతలపహాడ్ గ్రామపంచాయతీ 202 సర్వే నంబర్‌లో కేటాయించిన 20ఎకరాల స్థలాన్ని దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డితో కలిసి పరిశీలించారు. ఆ స్థలానికి సంబంధించిన వివరాలను అధికారులను ఆమె అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట తహశీల్దార్ నరేందర్, ఆర్ఐ ఓర్సు శ్రీనివాస్, ఏఈలు లష్కర్, సర్వేయర్ విజయలక్ష్మీ తదితరులున్నారు.

సబ్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి..

డిండి : మండల పరిధిలోని బొల్లనపల్లి గ్రామంలో నూతనంగా సబ్ హెల్త్ సెంటర్ నిర్మాణానికి సోమవారం తహసీల్దార్ ఆంజనేయులు స్థల పరిశీలన చేశారు. ఈ సందర్భంగా 349 సర్వే నంబర్‌లోని ప్రభుత్వ భూమిని సర్వే చేసి అవసరమైన 3 గుంటల స్థలాన్ని గుర్తించినట్లు తహసీల్దార్ పేర్కొన్నారు. ఆయన వెంట ఆర్ఐ. నరసింహ, పలువురు గ్రామస్తులు ఉన్నారు.

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి



విద్యార్థులను సన్మానిస్తున్న పోలీసులు

హాలియా : విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని హాలియా సీఐ జనార్దన్ గౌడ్, ఎంఈఓ కృష్ణమూర్తి అన్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విలేజ్ పోలీసుల ఆధ్వర్యంలో అనుముల మండలంలో పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన 30మంది విద్యార్థులను సోమవారం హాలియా పోలీస్‌స్టేషన్‌లో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. విద్యాభివృద్ధికి ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ప్రణాళికాబద్ధంగా చదివి ముందుకు సాగాలని సూచించారు. ఎస్ఐ సతీష్‌రెడ్డి, ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు, మున్సిపల్ కమిషనర్ రామదుర్గారెడ్డి, ఉపాధ్యాయులు, పోలీసులు, తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలి

పెద్దఅడిశర్లపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు వై.శ్రీనివాస్, పగిళ్ల సైదులు అన్నారు. సోమవారం పెద్దఅడిశర్లపల్లి మండలంలో టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ప్రచారజాతాను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్ వెంకటయ్య, జీవన్‌కుమార్, జైపాల్, పోతెం వెంకటేశ్వర్లు, నీగరాసు, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలని ఎంఈఓ కొనమంచిలి శ్రీనివాస్ అన్నారు. ఈనెల 6 నుంచి 19 వరకు నిర్వహించే ప్రొఫెసర్ జయశంకర్ సార్ బడిబాట కరపత్రాలను సోమవారం ఆయన ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు మండల ప్రజలతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాల్లోనే అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులుంటారని తెలిపారు. బడిబాట కార్యక్రమానికి ఉపాధ్యాయులు ప్రతి రోజూ తప్పని సరిగా తమ విధులకు హాజరుకావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృతయ్య, సరోజినిదేవి, పత్తిపాటి వినయ్‌కుమార్, భాను, గౌస్య కుమారస్వామి, వెంకటేశ్వర్లు, నాగ సిద్దార్థ, రాములు పాల్గొన్నారు.

గుర్తుతెలియని వ్యక్తికి గాయాలు

- ఆస్పత్రికి తరలించిన పోలీసులు

గుర్రంపోడు: గుర్రంపోడు మండల కేంద్రంలోని చార్మినార్ టీ స్టాల్ వద్ద ఆదివారం గుర్తుతెలియని వ్యక్తి గాయాలతో అపస్మారక స్థితిలో పడి ఉండటం గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని 108 వాహనంలో అతడిని నల్లగొండలో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అతడి పరిస్థితి విషమంగా ఉందని, వయస్సు 35 నుంచి 40 సంవత్సరాలు ఉంటుందని ఎస్ఐ పసుపులేటి మధు తెలిపారు. అతడి వివరాలు తెలిసిన వారు 8712670228, 8712670157లో నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

ఘనంగా తెలంగాణ ఆవిర్భావ వేడుకలు

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ వేడుకలను మిర్యాలగూడ, నాగార్జునసాగర్, దేవరకొండ నియోజకవర్గాల్లో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేడుకలను నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. మిర్యాలగూడ, హాలియా పట్టణ కేంద్రాల్లో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జై తెలంగాణ నినాదాలు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



మిర్యాలగూడ : కళాభారతి వద్ద జెండా ఆవిష్కరణలో బతుకమ్మలతో పాల్గొన్న మహిళలు, జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే, తదితరులు



మిర్యాలగూడ : అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, తదితరులు



దేవరకొండ : క్యాంపు కార్యాలయంలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే బాలునాయక్



మిర్యాలగూడ : బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో..



మిర్యాలగూడ : సబ్ కలెక్టర్ కార్యాలయంలో..



మిర్యాలగూడ : కాంగ్రెస్ కార్యాలయంలో..



మిర్యాలగూడ టౌన్ : మున్సిపల్ సిబ్బంది, కార్మికులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న కమిషనర్ యూసుఫ్



నాగార్జునసాగర్ : పైలాన్‌కాలని స్మారక స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మాడుగులపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



వేములపల్లి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



మిర్యాలగూడ టౌన్ : బీజేపీ కార్యాలయంలో..



వేములపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



అడవిదేవులపల్లిలో..



మాడుగుపల్లి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



హాలియా : జెండాకు వందనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు



హాలియా : మున్సిపల్ కార్యాలయంలో..



చందంపేట : ఎంపీడీఓ కార్యాలయంలో..



హాలియా : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు, మహిళలు



తిరుమలగిరి(నాగార్జునసాగర్): బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



నాగార్జునసాగర్ : మున్సిపాలిటీలో..



పెద్దవూర : జెండాకు వందనం చేస్తున్న అధికారులు



చింతపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..



తిపురారం : ఎంపీడీఓ కార్యాలయంలో..



పెద్దవూర : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



నాగార్జునసాగర్ : బుద్ధవనంలో జెండాను ఆవిష్కరిస్తున్న ఓఎస్డీ



తిరుమలగిరి(నాగార్జునసాగర్) : తహసీల్దార్ కార్యాలయంలో..



నిడమనూరు : తహసీల్దార్ కార్యాలయంలో..



దేవరకొండ : ఆర్డీఓ కార్యాలయంలో..



దేవరకొండ : జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్



కొండమల్లేపల్లి : పోలీస్ స్టేషన్‌లో..



దేవరకొండ : సీపీఐ కార్యాలయంలో..



దేవరకొండ : ఎంపీడీఓ కార్యాలయంలో..



కొండమల్లేపల్లి : బీఆర్ఎస్ ఆధ్వర్యంలో..



పెద్దఅడిశర్లపల్లి : తహసీల్దార్ కార్యాలయంలో..

నియోజకవర్గ అభివృద్ధిని ఎవరూ ఆపలేరు

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ : నియోజకవర్గ అభివృద్ధిని ఎవరూ ఆపలేరని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం తెలంగాణ రాష్ట్ర అవిర్భావ వేడుకల్లో భాగంగా ఆయన పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలు ప్రభుత్వ శాఖల ఆధ్వర్యంలో స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం కళాభారతి వరకు జాతీయ జెండాలు, బతుకమ్మలు, బోనాలతో ఎమ్మెల్సీ శంకర్‌నాయక్, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్‌తో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కళాభారతి వద్ద అధికారులతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దశాబ్దకాలంగా మిర్యాలగూడ పట్టణాభివృద్ధి పేరుతో గత పాలకులు అవినీతికి పాల్పడ్డారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, పాల్గొన్నారు.

పారిశుద్ధ్య వ్యవస్థను మెరుగుపర్చాలి

మిర్యాలగూడ టౌన్ : మున్సిపాలిటీలో పారిశుద్ధ్య వ్యవస్థను మరింత మెరుగు పరిచి ఆదర్శంగా నిలిచే విధంగా చూడాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం మున్సిపల్ శాఖ నిధుల నుంచి రూ.1.50కోట్ల వ్యవయంతో కొనగోలు చేసిన 12 చెత్త సేకరణ మినీ ట్రక్కులు, ఆరు చెత్త సేకరణ ట్రాక్టర్లను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసుఫ్, మున్సిపల్ డీఈఈ వెంకన్న, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటరమణ, టీపీఎస్ అంజయ్య, నాయకులు బాలకృష్ణ, శేఖర్‌రెడ్డి జనాకిరాంరెడ్డి, జానీ, వెంకన్న, గిరిధర్, సలీం తదితరులున్నారు.



చెత్త సేకరణ మినీ ట్రక్కులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు



చిరు వ్యాపారులతో మాట్లాడుతున్న ఎస్ఐ

కొండమల్లేపల్లి : నిత్యం రద్దీగా ఉండే కొండమల్లేపల్లి చౌరస్తా వద్ద ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం కొండమల్లేపల్లి ఎస్ఐ అజ్మీర రమేష్, ఎంపీడీఓ బాలరాజురెడ్డి, పంచాయతీ కార్యదర్శి డాకునాయక్, ఆర్టీసీ ఏటీఎం సైదులుతో కలిసి రోడ్లను ఆక్రమించుకొని వ్యాపారాలు కొనసాగిస్తున్న దుకాణాదారులకు ట్రాఫిక్ సమస్యపై అవగాహన కల్పించి అక్కడి నుంచి తొలగించారు. అలాగే దేవరకొండ రోడ్డులోని యూనియన్ బ్యాంక్ ఎదుట నిరంతర ట్రాఫిక్ సమస్యతో ఇబ్బందులు పడుతున్న వాహనదారులను దృష్టిలో ఉంచుకొని ద్విచక్ర వాహనాలను రోడ్లపై నిలపకుండా ప్రత్యేక చర్యలు చేపట్టారు.

అక్రమంగా తరలిస్తున్న పశువులు పట్టివేత

తిరుమలగిరి(నాగార్జునసాగర్): అక్రమంగా టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న ఐదు ఆవులు, రెండు కోడె దూడలను తిరుమలగిరి(సాగర్) పోలీసులు సోమవారం పట్టుకున్నారు. ఎస్ఐ వీరశేఖర్ వివరాల ప్రకారం.. నల్లగొండ పట్టణానికి చెందిన సల్మాన్ తిరుమలగిరి(సాగర్) మండలంలోని గరికినేట్‌తండాకు చెందిన సపావత్ బూరో దగ్గర ఐదు ఆవులు, రెండు కోడె దూడలను కొనుగోలు చేశాడు. వాటిని టాటా ఏస్ వాహనంలో అక్రమంగా తరలిస్తుండగా.. తిరుమలగిరి మండలం కిచ్చతండా పంచాయతీ పరిధిలోని తునికినూతల ఎక్స్ రోడ్డు వద్ద పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఆ ఆవులు, దూడలను నల్లగొండలోని కామధేను గో సంరక్షణ కేంద్రానికి తరలించారు.

కొండమల్లేపల్లి: రెండు బొలేరో వాహనాల్లో 8 కోడె దూడలను అక్రమంగా హైదరాబాద్‌లోని తుక్కుగూడకు తరలిస్తుండగా సోమవారం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్నారు. ఈ మేరకు ఐదుగురిపై కేసు నమోదు చేసి, పట్టుబడిన కోడె దూడలను నాగర్‌కర్నూల్ జిల్లాలోని వెల్దండ గోశాలకు తరలించినట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.

ప్రభుత్వ కళాశాలలో సీసీ కెమెరా చోరీ

డిండి: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అధ్యాపకులు ఏర్పాటు చేసిన సీసీ కెమెరా చోరీకి గురైంది. ఆదివారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తి ముఖానికి మాస్కు ధరించి కళాశాల ఆవరణలోకి ప్రవేశించి సీసీ కెమెరాను ఎత్తుకెళ్లినట్లు సీసీ పుటేజీలో రికార్డయ్యింది. సోమవారం కళాశాల సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా.. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజు పేర్కొన్నారు.

నేటి నుంచి రెవెన్యూ సదస్సులు

హాలియా : భూ సమస్యల పరిష్కారం కోసం మంగళవారం నుంచి ఈనెల 19వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ఇన్‌చార్జ్ తహసీల్దార్ రఘు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న అన్నారం, 4న వెంకటాద్రిపాలెం, కొసలమర్రి, 5న అంబటిపల్లి, శ్రీనాథపురం, 6న కుపాసిపల్లి, కుమ్మరికుంట కాల్వ, 9న మారేపల్లి, నారాయణపురం, 10న రామడుగు, 11న ముక్కమాల, పులిమామిడి, 12న కొత్తపల్లి, 13న అనుముల , 16న పాలెం, తిమ్మాపురం, 17న పేరూర్, 18న ఇబ్రహీంపేట, 19న యాచారంలో ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు వివరించారు.

తిరుమలగిరి(నాగార్జునసాగర్) : భూ భారతిలో భాగంగా మంగళవారం నుంచి ఈనెల 20 వరకు రెవిన్యూ సదస్సులు నిర్వహించనున్నారు. 3న చింతలపాలెం, 4న నెల్లికల్లు, 5న తిమ్మయ్యపాలెం, 6న జమ్మనకోట, 9న యల్లాపురం, 10న తునికినూతల, 11న కోరేనుపురం, 12న నేతాపురం, 13న రాజవరం, 16న చిల్లాపురం, 17న శ్రీరాంపురం, 18న అల్వాల, 19న తిరుమలగిరి, 20న కొంపల్లిలో నిర్వహించనున్నారు.

త్రిపురారం : గ్రామాల్లో మంగళవారం నుంచి భూ భారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు త్రిపురారం తహసీల్దార్ గాజుల ప్రమీల సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న పెద్దదేవులపల్లి, అంజనపల్లి, 4న నర్లకంటి గూడెం, బెజ్జికల్, 5న బాబుసాయిపేట, బొర్రాయిపాలెం, 6న కంపాలపల్లి, రాగడప, 9న కామరెడ్డి గూడెం, మాటూర్, 10న బృందావనపురం, త్రిపురారం, 11న దుగ్గెపల్లి, 12న కొణతాలపల్లి, 13న అన్నారం, 16న కంపాసాగర్‌లో ఆయా గ్రామ పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు తెలిపారు.

పెద్దవూర : మండలంలోని రెవెన్యూ గ్రామ పంచాయతీలలో భూ భారతిపై మంగళవారం నుంచి రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ జెఓ. శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న పెద్దవూర, 4న వెల్మగూడెం, 5న చలకుర్తి, 6న గర్నెకుంట, 9న పర్వేదుల, 10న కొత్తలూరు, 11న పులిచర్ల, 12న తమ్మడపల్లి, 13న ఊట్లపల్లి, 16న తుంగతుర్తి, 17న పోతునూరు, 17న శిర్సనగండ్ల, 18న పోలేపల్లి, చింతపల్లి, 19న పిన్నవూర, లింగంపల్లి, 20వ తేదీన సంగారం, తెప్పలమడుగు గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

గుర్రంపోడు : మండలంలో మంగళవారం నుంచి 20వ తేదీ వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ శ్రీనివాస్ తెలిపారు. 3న జూనూతుల, శాఖాజీపురం, 4న గుర్రంపోడు, పార్లపల్లి, 5న కొప్పోలు, కాల్వపల్లి, 6న కొప్పోలు-1, సుల్తాన్‌పురం, 9న చామలేడు,కాచారం, 10న బొల్లారంచ మొసంగి, 11న నడికూడ, పాల్వాయి, 12న పోచంపల్లి, కొత్తలాపురం, 13న ముల్కలపల్లి, చింతగూడెం, 16న కొండాపురం, మైలాపురం, 17న చేపూరు, వట్టికోడు, 18న తానేదార్‌పల్లి, తేనపల్లి,19న ఆమలూరు, మక్కపల్లి, 20న పల్లిపహాడ్, ఊట్లపల్లిలో నిర్వహించనున్నట్ల తెలిపారు.

అడవిదేవులపల్లి : గ్రామాల్లో నేటి నుంచి భూ భారతి రైతు సదస్సులు నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ రాగ్యానాయక్ తెలిపారు. సోమవారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 3న ఉల్సాయిపాలెం, 4న చిట్యాల, 5న నడిగడ్డ, నల్ల మిట్టతండా, 6న కొత్తనందికొండ, 9న బాల్నేపల్లి, 10న ముదిమాణిక్యం, 11న అడవిదేవులపల్లి, జిలకరకుంటతండా, గోన్యతండా, చాంప్లాతండా గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.